క్లుప్తంగా

ఆకట్టుకున్న ఆధ్యాత్మిక ప్రవచనం



రామాయణ అనుగ్రహ భాషణం చేస్తున్న అద్దంకి శ్రీనివాసాచార్య స్వామి

విజయనగరం టౌన్: రింగురోడ్డు టౌన్ సెంటర్ లేఅవుట్‌లో ఉన్న కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీరామ మహాసామ్రాజ్య పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా ఒడిశా రాష్ట్రం బందుగాంనకు చెందిన అద్దంకి శ్రీనివాసాచార్యస్వామి సోమవారం సాయంత్రం చేసిన ఆధ్యాత్మిక ప్రవచనం ఆద్యంతం ఆహూతులను ఆకట్టుకుంది. రామాయణంలోని వివిధ ఘట్టాలను ఆయన భక్తులకు సోదాహరణంగా వివరించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

660 మంది ఓటేశారు..

నెల్లిమర్ల: నెల్లిమర్ల నియోజకవర్గంలో ఇంతవరకు 660 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకున్నారు. సోమవారం స్థానిక సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పలువురు ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేశారు. నియోజకవర్గంలో మొత్తం 1906 ఓట్లకు గాను 660 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారని ఆర్‌ఓ ఎం.నూకరాజు, ఏఆర్‌ఓ డి. ధర్మరాజు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు



పూసపాటిరేగ: మాట్లాడుతున్న ఎంపీడీఓ రాధిక

పూసపాటిరేగ: పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎంపీడీఓ ఎం. రాధిక బూత్ లెవెల్ అధికారులకు ఆదేశించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో పాల్గొనబోయే సిబ్బంది ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లను పరిశీలించి లోటుపాట్లు ఉంటే సరిచేయాలని సూచించారు. కార్యక్రమంలో వీఆర్‌ఓ, కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

☛ జనసేన నాయకుల కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదు

పూసపాటిరేగ: ప్రభుత్వ నిధులతో తవ్వించిన బోరుకు జనసేన నాయకులు బోరు సామగ్రి కొనుగోలు చేసి బిగించడంపై పేరాపురం సర్పంచ్ రౌతు శ్రీరాంమూర్తి ఎంపీడీఓ ఎం. రాధికకు సోమవారం ఫిర్యాదు చేశారు. బోరు సామగ్రి ఎవరు కొనుగోలు చేశారు.. ఎవరు బిగించారు.. తదితర విషయాలపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ రాధిక తెలిపారు.

ఎన్నికల సిబ్బందికి సదుపాయాలు కల్పించాలి

• ఏపీటీఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్

విజయనగరం అర్బన్: ఈ నెల 13న ఎన్నికల విధులు నిర్వహించనున్న ఉపాధ్యాయులకు ఆయా పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏపీటీఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో సభ్యులు పలు అంశాలను తీర్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ఎన్నిక సిబ్బందికి సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం వహించరాదని కోరారు. రవాణా, వసతి, తాగునీరు, భోజన సదుపాయాల విషయంలో శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సంఘ సహాధ్యక్షురాలు ఎస్.శ్రీదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఎస్‌వీ పైడిరాజు, అదనపు ప్రధాన కార్యదర్శి ఏవీ శ్రీను, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఎ.సదాశివరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వై.మధుసూదనరావు, అదనపు కార్యదర్శి ఏవీ శ్రీనివాసరావు, కార్యదర్శులు పి.దామోదరనాయుడు, అప్పలరాజు, సత్యనారాయణ, పైడితల్లి, త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నెల్లిమర్ల రూరల్: మండలంలోని టెక్కలి, కొండవెలగాడ, చంద్రంపేట, తాళ్లపూడి పేట, కొత్తపేట, తదితర గ్రామాల్లో ఎంపీడీఓ గిడుతూరి రామారావు సోమవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. సంబంధిత సిబ్బందితో మాట్లాడి ఏర్పాట్లపై ఆరా తీశారు. ఈ నెల 12 నాటికే ఎన్నికల సిబ్బంది కేంద్రాలకు చేరుకుంటారని, 11వ తేదీ నాటికి అన్ని మౌలిక సదుపాయాలతో కేంద్రాలను సిద్ధం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీఎల్‌ఓ, గ్రామ స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలతో మమేకమవ్వడమే నా అభిమతం



మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

• డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: ఎన్నికల సమయంలోనే కాకుండా ఎల్లవేళలా ప్రజలతో మమేకమవ్వడమే తన అభిమతమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. 15వ డివిజన్ పల్లివీధిలో.. 24వ డివిజన్ బూర్లిపేటలో.. 25వ డివిజన్ మంగళవీధిలో.. 35వ డివిజన్ పెద్దవీధి దర్గాకమిటీ సెంటర్‌లో.. 36వ డివిజన్ మజ్జిపేటలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో ఆయన మాట్లాడుతూ, గతంలో చంద్రబాబు కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసగించాడని ఆరోపించారు. వలంటరీ వ్యవస్థ ఏర్పాటు చేసి, అవినీతిరహిత పాలన అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నగరాభివృద్ధికి తాను శక్తివంచన లేకుండా ప్రయత్నించానని చెప్పారు. మరో 30 శాతం అభివృద్ధి పనులు మిగిలి ఉన్నాయని.. తనకు మరో అవకాశం కల్పిస్తే నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిపించిన తాను బాధ్యతగా వ్యవహరించానా ? లేదా ? అన్నది ప్రజలే ఆలోచించుకోవాలని సూచించారు. కరోనా సమయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఒక్కరైనా ప్రజలకు సహాయ, సహకారాలందించారా అని ప్రశ్నించారు. తన హయాంలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేసుకుని ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. నగరాభివృద్ధ కోలగట్ల వీరభద్రస్వామితోనే సాధ్యమైందన్నారు. ఎక్కడా లేని విధంగా తొలి మహిళా పార్కును ఏర్పాటు చేశారని కొనియాడారు. డిప్యూటీ మేయర్ ముచ్చు లయాయాదవ్ మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలను ఆదుకునే రీతిలో కోలగట్ల ఐదేళ్లుగా నిరంతరాయంగా శ్రమించారన్నారు. దాని ఫలితంగానే నగరం శోభాయమానంగా తీర్చిదిద్దబడిందని తెలిపారు. కార్యక్రమాల్లో ఆయా డివిజన్ కార్పొరేటర్లు అల్లు చాణక్య, పిళ్లా రాధాభవానీ, చందక శ్రీనివాసరావు, బాలి పద్మావతి, వైఎస్సార్‌సీపీ నాయకులు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న మాట ఇస్తే శిలా శాసనమే..



ఏటీ అగ్రహారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు

• ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు

నెల్లిమర్ల రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాట ఇస్తే శిలాశాసనమేనని ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. మండలంలోని రామతీర్థం, దన్నానపేట, కోరాడపేట, ఏటీ అగ్రహారం గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగనన్న ప్రజల కోసం ఏదైనా హామీ ఇచ్చారంటే తూ.చా తప్పకుండా నెరవేరుస్తారనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. చంద్రబాబు హామీలు నీటిపై రాతల్లాంటివని ఎద్దేవా చేశారు. మంచి చేసే సీఎంను ఎన్నుకోవాలని.. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, మండల అధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

కాళ్ల ఆరోపణలు అర్థరహితం..

• ప్రజలను మోసం చేసిన వ్యక్తి ఆరోపణలు చేయడం సిగ్గుచేటు
• కార్పొరేటర్ కంటుభుక్త తవిటరాజు



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ కంటుభుక్త తవిటరాజు

విజయనగరం: అన్నివర్గాల ప్రజలను మోసం చేసిన అర్బన్ బ్యాంక్ మాజీ ఛైర్మన్ కాళ్ల గౌరీశంకర్ చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని సీనియర్ కార్పొరేటర్ కంటుభుక్త తవిటిరాజు అన్నారు. సోమవారం స్థానిక ఆర్అండ్‌బీ జంక్షన్‌లో గల పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, నగర బహిష్కరణకు గురైన గౌరీశంకర్ ప్రజానాయకుడైన కోలగట్ల వీరభద్రస్వామిపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. డబుల్ కాలనీ ప్రాంతంలోని సెంట్రల్ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ఉన్న లేఔట్ విషయంలో లేనిపోని గందరగోళాన్ని సృష్టించడం తగదని హితవు పలికారు. వాస్తవానికి సదరు లేఅవుట్ 1980లో ఏర్పడినప్పటి నుంచి అస్తవ్యస్తంగా ఉండడంతో స్థల యజమానులు కోర్టుకెళ్లారని తెలిపారు. ఈ విషయాన్ని వక్రీకరించి కాళ్ల గౌరీశంకర్ లేనిపోని రాద్ధాంతాన్ని సృష్టిస్తూ కోలగట్లకు ఆపాదించేందుకు విఫలయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. అర్బన్ బ్యాంకు సొమ్ముతో విదేశీ పర్యటనలు చేసినప్పుడు టీడీపీ నాయకులే కోర్టులో కేసు వేసిన సంగతి మరిచిపోయావా అని ప్రశ్నించారు. బ్యాంకు అవకతవకల నేపథ్యంలో నగర బహిష్కరణకు గురైన వ్యక్తి మాట్లాడే మాటలు ఎవరూ నమ్మరని స్పష్టం చేశారు. కార్యక్రమంలో భగవతి సప్లయర్స్ అధినేత రమేష్‌కుమార్, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ అవనాపు లక్ష్మణరావు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికం..

• నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు



గుణుపూరుపేట సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



సభకు హాజరైన ప్రజలు

డెంకాడ: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని గుణుపూరు, నగరపుపేట ఆర్.ముంగినాపల్లి గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో ఆయన మాట్లాడుతూ, దేశంలో ఎక్కడాలేనన్ని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు చేశామన్నారు. డ్వాక్రా రుణమాఫీ, అర్హులందరికీ పింఛన్లు, అమ్మఒడి, తదితర పథకాలతో పేదలకు ఆర్థిక భరోసా కలిగిందని తెలిపారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో ఇంటివద్దకే పాలన తీసుకువచ్చారని చెప్పారు. ఆర్‌బీకేల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు అందించడంతో పాటు దిగుబడులను సైతం సొంత గ్రామాల్లోనే కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, విజయనగరం ఎంపీ అభ్యర్థిగా బెల్లాన చంద్రశేఖర్‌లకు మద్దతుగా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. గుణుపూరుపేటలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు సరదాగా కాసేపు కోలాటం ఆడారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, జెడ్పీటీసీ సభ్యురాలు బడుకొండ లక్ష్మి, ఐటీ విభాగం ఇన్‌చార్జ్ బడ్డుకొండ మణిదీప్, యుజవన నాయకుడు బడ్డుకొండ ప్రదీప్, సర్పంచ్‌లు పైల ముత్యాలరావు, కోరాడ కనకరాజు, అట్టాడ కృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు కిరణ్, వైఎస్సార్‌సీపీ నాయకులు బడుకొండ చిన్న, బడుకొండ రామునాయుడు, బుజ్జి రాజు, తొత్తడి శ్రీను, పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పని చేసే నాయకుడ్ని గెలిపించండి..

• వైఎస్సార్‌సీపీ నాయకులు
• 50వ డివిజన్‌లో కోలగట్లకు మద్దతుగా ఎన్నికల ప్రచారం



50వ డివిజన్‌లో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ సంధ్య, నాగాభిషేక్, తదితరులు

విజయనగరం: పనిచేసే నాయకుడ్ని గుర్తించి సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించాలని కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ శెట్టివీరవెంకట రాజేశ్వరరావు, కోలగట్ల వీరభద్రస్వామి కుమార్తె, అల్లుడు డాక్టర్ సంధ్య, డాక్టర్ నాగాభిషేక్ కోరారు. నగరంలోని 50వ డివిజన్ వైఎస్సార్‌నగర్‌లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ హయాంలో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో పార్లమెంట్ సభ్యుడిగా బెల్లాన చంద్రశేఖర్‌ను, శాసనసభ్యుడిగా కోలగట్ల వీరభద్రస్వామిని గెలిపించాలని కోరారు. అనంతరం డాక్టర్ సంధ్య మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లగా నగరం అభివృద్ధికి నోచుకోక దీనస్థితిలో ఉండేదని, అటువంటి సమయంలో శాసనసభ్యుడిగా ఎన్నికైన కోలగట్ల వీరభద్రస్వామి ఎంతో బాధ్యతతో నగరాన్ని అభివృద్ధి చేశారని చెప్పారు. దీని ఫలితంగానే ప్రధాన జంక్షన్లు, పార్కులు, చెరువులు, రహదారులు అభివృద్ధి చెందాయన్నారు. తద్వారా విజయనగరం మున్సిపాలిటీ కార్పొరేషన్ స్థాయి హోదాకు అప్‌గ్రేడ్ అయిందని తెలిపారు. మరోసారి కోలగట్లను గెలిపిస్తే నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తోణంగి జగన్నాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో మహిళా బైక్ ర్యాలీ రేపు..



వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విజయనగరం: ఈ నెల 8న నగరంలో చేపట్టనున్న మహిళా బైక్‌ర్యాలీని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి కోరారు. నగరంలోని 24వ డివిజన్ బూర్లెపేట నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మంచి వ్యక్తులను ఎన్నుకుంటే నగరం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికీ చేరుతున్నాయని తెలిపారు. సంక్షేమం కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. స్థానిక కార్పొరేటర్ పిళ్లా రాధాభవానీ మాట్లాడుతూ.. తమ డివిజన్ అభివృద్ధి చెందిందంటే అందుకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామే కారణమన్నారు. రహదారులు, కాలువలు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పిళ్లా క్రాంతి, డివిజన్ మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే ప్రజా సంక్షేమం

• ఎంపీపీ అంబళ్ల సుధారాణి



ఒమ్మిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ అంబళ్ల సుధారాణి, తదితరులు

నెల్లిమర్ల రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే ప్రజా సంక్షేమం సాధ్యమని ఎంపీపీ అంబళ్ల సుధారాణి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు అన్నారు. మండలంలోని ఒమ్మి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. ప్రజలకు అందుబాటులో లేని వారు మోసపూరిత హామీలతో వస్తున్నారని.. వాళ్లకి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బడ్డుకొండ అప్పలనాయుడును, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దురగాశి ఎర్రంనాయుడు, మజ్జి గణేష్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు..



ప్రచారంలో పాల్గొన్న కౌన్సిలర్లు ప్రసాద్, తదితరులు

నెల్లిమర్ల: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయని, సంక్షేమంతో పాటు అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మే 13న జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఏడో వార్డు కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ కోరారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని 6,7 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి గంటా సతీష్, బైరెడ్డి నాగేశ్వరరావు, బైరెడ్డి లీలావతి, తదితరులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మొయిద శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యుడు ఆలం, పార్టీ నాయకులు గంటా మధు, పైల మురళి పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం జగన్..



మలిచర్లలో ప్రజలతో మాట్లాడుతున్న ఎంపీపీ అప్పలనాయుడు, తదితరులు

విజయనగరం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసి పేదల పక్షపాతిగా నిలిచారని ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని మలిచర్ల, సుంకరపేట గ్రామాల్లో 'జగన్ కోసం సిద్ధం' కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ, 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతానికి పైగా అమలు చేయడమే కాకుండా మేనిఫెస్టోలో లేని మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందని తెలిపారు. పేదలే జగనన్న స్టార్ క్యాంపెయినర్లని.. మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా ఎన్నికోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అలాగే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామిని, పార్లమెంట్ సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్‌లను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కెల్ల శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కొనర సన్నిబాబు, తుమ్మగంటి బంగారరాజు, సువ్వాడ దుర్గరాజు, మాజీ సర్పంచ్ రామకృష్ణ, కోఆప్షన్ సభ్యులు మస్తాన్, సురేష్, భాస్కరరాజు, వైఎ స్సార్‌సీపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం..



మహారాజుపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

భోగాపురం: పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని మండలంలోని రాజాపులోవ, ముంజేరు గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు పూడిక నూకరాజు, పిడుగు ఆదినారాయణ, కిలారి వెంకటరమణ, మద్దిల గురు, ముద్దాడ రమణ, సీమునురి రమణ, గొలగాని రమణ ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని ముంజేరు, రాజాపులోవ, మహారాజుపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మద్దిల శ్రీనురాజు, గురునాథ్, సత్యనారాయణ పాల్గొన్నారు.